విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 1 జనవరి 2025

# ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాయలసీమలో జలకళ

- పుట్టపర్తి నియోజవర్గంలోనీ అన్ని చెరువులను కృషా జలాలతో నింపుతాం
- నూతన ఏడాదికి ఒకరోజు ముందుగానే అవ్వ తాత ,వితంతు, వికలాంగులకు పెన్షన్లు పండుగ వాతావరం
- ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు.
- నియోజవర్గం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి , డిసెంబర్ 31 (అనంత ప్రభ)

ఎడారి ప్రాంతమైన రాయలసీమ ప్రాంతానికి పూర్తిగా జలకల రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక కృషితోనే సాధ్యమైందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీలోని నారాయణపురం ,అప్పలవాండ్లపల్లి ,గౌనికుంటపల్లి , పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు వితంతు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పింఛన్లు పంపిణీ తో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లో జనవరి 1 తేదీ కంటే ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ తో గ్రామాల్లో ఉన్న ప్రజలకు నూతన సంవత్సర 2026 వేడుకలు ప్రారంభమయ్యాయనీ నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతాల్లో నీటి కళ వచ్చిందన్నారు. ఈ ఐదేళ్లలో కూటమి ప్రభుత్వం లో నియోజవర్గం లోని అన్ని చెరువులకు కృషా జలాలతో నింపుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమాన స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్రాలు ఏవి లేవని ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. పెన్షన్లు రెట్టింపు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సహాయం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు అందజేస్తున్నామని ప్రజలకు వెల్లడించారు.

ఈ ఏడాది 2025 కు వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ విజయాలు ఇవే అని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

1. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్

తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్ధులకు సాయం

స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం

అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ

దీపం%--%2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు

ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి

అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు

గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు

వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర□కారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం.

8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు

ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు

పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు

జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ

మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ

5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు

అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు %--% బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వరా□ంధ్ర-స్వఛ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్

రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

రాష్ట్రంలో కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు ,

సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలుతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు కల్పించాలని కుటుంబ ప్రభుత్వం ముందుకు పోతోందని అన్నారు.

175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విశాఖ ఐటీ హబ్, గూగుల్ %--% రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు ప్రభుత్వం వేగవంతం చేసినట్లు తెలిపారు.


అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బడే నాయక్ తండ బీడుపల్లి ,బ్రాహ్మణపల్లి తండా, బ్రాహ్మణ పల్లె, శిల్పారామం గుట్ట ,ఎనుములపల్లి లో ఎమ్మెల్యే చేతులమీదుగా పలువురికి పెన్షన్ పంపిణీ చేశారు.

అంతకు ముందు కొత్తచెరువు మండలం అప్పలవాండ్లపల్లి లో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజిట్ చేశారు. అంగన్వాడి సెంటర్లో చిన్నారులు ఎవరు లేకపోవడంతో అక్కడున్న అంగన్వాడీ కార్యకర్త జ్యోతిబాయ్ ని అడిగారు. అంగన్వాడి టీచర్ స్వర□లత రాకపోవడంతో హాజరపట్టీలో సంతకాలు లేకపోవపోవడాన్ని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్ కు పిల్లలు లేకుండా మీరు జీతాలు తీసుకొని ఇక్కడికి రాకుండా ఉంటే ఎలా అని ప్రశ్నించారు దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సాలెక్క గారి వాణి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,సర్పంచ్ రవి, కిష్టప్ప, సింగల్ విండో అధ్యక్షులు శంకరయ్య ,టిడిపి నాయకులు మురళి ,కృషా□రెడ్డి, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, కమిషనర్ క్రాంతి కుమార్ ఎంపీడీవోలు నటరాజ్, నాగేశ్వర్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు అంబులెన్స్ రమేష్, సోమశేఖర్ రెడ్డి, శంకర్ , రామారావు ,గంగాధర నాయుడు ,సురేష్ చౌదరి కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఐ పాటిల్ విజయభాస్కర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం





- రెవెన్యూలో ఆయన సేవలు మరువలేనివి ఃతహశీల్దారు మహబూబ్ బాషా
- ఆర్ ఐ పి. విజయ్ భాస్కర్ రెడ్డికి ఘనంగా సన్మానం
- ఆయన సేవలను కొనియాడిన రెవెన్యూ అధికారులు, మిత్రులు

కూడేరు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండలం తహశీల్దారు కార్యాలయం నందు బుధవారం రోజున రెవిన్యూ ఇన్స్పెక్టర్ పాటిల్ విజయ్ భాస్కర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని తహశీల్దారు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మాట్లాడుతూ ఆర్ఐ విజయ్ భాస్కర్ రెడ్డి వివిధ వృత్తుల్లో అంచలంచెలుగా ఎదుగుతూ రెవెన్యూలో ఒక విఆర్వో గా అడుగుపెట్టి , సీనియర్ అసిస్టెంట్, మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ఉంటూ ప్రజలకు ఉత్తమమైన సేవను అందించి ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఉద్యోగరీత్యా పదవి విరమణ కావడం అనేది సర్వసాధారణమైన అయిన పాటిల్ విజయభాస్కర్ రెడ్డి లాంటి ఒక మంచి మిత్రుడి రెవెన్యూ శాఖలో చూడలేమని అందరిని సోదరా సోదరి భావంతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల యొక్క పనిని అది ఎంతటి పనినైనా చాకచౌక్యంగా చక చక పని చేయగల సామర్థ్యం ఉన్న మిత్రుడు ఒక విజయభాస్కర్ రెడ్డికే దక్కుతుందని తాసిల్దార్ మహబూబ్బాషా అన్నారు. ఉద్యోగరీత్యా ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది సాధారణమైన ఆయన విజయ్ భాస్కర్ రెడ్డి లాంటి మంచి మిత్రుడు పదవి విరమణ కావడం అనేది చాలా బాధగా అనిపిస్తుందని అయినప్పటికీ సుదీరంగా కాలం పాటు రెవిన్యూ లో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమమైన సేవను అందించినందుకు తాసిల్దార్ కృతజ్ఞతలు తెలియజేశారు. మిత్రుడు విజయ్ భాస్కర్ రెడ్డి ఎక్కడ ఉన్నా దేవుడు మీకు మీ కుటుంబ సభ్యులకు సర్వారోగ్యలను ప్రసాదించాలని తాసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహబూబాషా, డిటి ఉదయ భాస్కర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శాంతి కుమారి, ఏ ఎస్ ఓ ఆశ, విలేజ్ రెవెన్యూ అధికారులు, గ్రామసర్వేలు స్నేహితుల మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థులు 2,80,000 వేలుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

శింగనమల, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

సింగనమల ఉన్నత పాఠశాలలో 1988 89 పూర్వ విద్యార్థులు 2015 సంవత్సరంలో సుమారు రెండు లక్షలు విద్యార్థిని విద్యార్థులందరికీ కావలెను అందించాలని సదుద్దేశంతో ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.

10 సంవత్సరాల కాలంలో ప్లాంట్ నిర్వహణ సరిగా లేక రెండు సంవత్సరాల క్రితం మూసి వేయబడింది.

ఈ విషయం తెలుసుకున్న 1988 - 89 పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సుమారు 75 వేల వ్యయంతో ప్లాంటును పునర్ నిర్మించడం నూతన సంవత్సరం మొదటి రోజు నుండి ఈ తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

ప్లాంట్ పునర్నిర్మాణం తో బాలబాలికలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా మేము తాగునీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాము అనారోగ్య సమస్యలకు గురయ్యాము అని, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి ఈ ప్లాంట్ ను పునర్ నిర్మించడం మాకి చాలా ఆనందమని, దాదాపు సుమారు 500 మంది విద్యార్థులు మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమని బాల బాలికలు పూర్వ విద్యార్థులకు ధన్యవాదములు తెలిపారు.

పాఠశాలలోని విద్యార్థులందరికీ భోజనము మరియు మిఠాయిలు ఏర్పాటు



చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.కృష□మాచారి, సి.లక్ష్మీనారాయణ, వై ఆంజనేయ రెడ్డి, బి . రామాంజనేయరెడ్డి,కే వెంకటరమణ, ఎన్ మహబూబ్ సాహెబ్, ఏం నల్లప్ప, ప్రతాపరెడ్డి, శంకర్ నారాయణ, రఘురాం, కె చంద్రమోహన్, ఎం చంద్రమోహన్, ఎస్ తిరుపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో హెచ్ ఈ ఈ ఓ గా పనిచేస్తున్న ఎం త్యాగరాజు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ త్యాగరాజు వైద్య ఆరోగ్యశాఖ లో గత 43 సంవత్సరాలుగా సుదీరంగా వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందని పనిచేసిన ప్రతి చోట అంకితభావంతో,క్రమశిక్షణతో పని చేసి అధికారులతో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారాని తెలిపారు. ఆయన యొక్క శేష జీవితం ఆరోగ్యంగా ఉండేలా దేవుడు ప్రసాదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారి చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీవీ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విష□మూర్తి కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు,డెప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ ఎన్జీవో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, సి హెచ్ ఓఅండ్ ఎంపీహెచ్ఈ ఓ అసోసియేషన్ మోహన్ బాబు,లక్ష్మన్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అమైలాయిడోసిస్ అనే అరుదైన వ్యాధికి అనంత సన్ రే లో కిడ్నీ మార్పిడి

అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని సన్‌రే హాస్పిటల్ లో ఈ నెల ఇరువై వ తేదీన ఒక అత్యంత అరుదైన వ్యాధి అయిన అమైలాయిడోసిస్ (ఏమైలోడోసిస్) తో బాధపడుతున్న రమేష్ (వయసు 35 సంవత్సరాలు) అనే రోగికి విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించబడింది.

ఈ శస్త్రచికిత్సకు రోగి తల్లి నరసమ్మ (వయసు 52 సంవత్సరాలు) కిడ్నీ దానం చేయడం జరిగింది.

అమైలాయిడోసిస్ అనేది శరీరంలో అసాధారణ ప్రోటీన్ చేరిక వల్ల కిడ్నీలు సహా అనేక అవయవాలు దెబ్బతినే అత్యంత అరుదైన వ్యాధి. ఇటువంటి వ్యాధిలో కిడ్నీ మార్పిడి చేయడం వైద్యపరంగా చాలా సవాలుతో కూడుకున్న విషయం. సాధారణంగా ఈ తరహా కేసులు పెద్ద నగరాల్లోని కార్పొరేట్ హాస్పిటళ్లకే పరిమితమవుతాయి.

అయితే, ఒక స్టాండలోన్ హాస్పిటల్‌గా ఉన్న అనంతపురంలోని సన్‌రే హాస్పిటల్‌లో ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా. సురేంద్ర బాబు, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, మరియు వారి వైద్య బృందం సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నాము.

శస్త్రచికిత్స అనంతరం రోగికి వెంటనే కిడ్నీ పని



చేయడం ప్రారంభమైంది. ప్రస్తుతం రోగి మరియు డోనర్ ఇద్దరూ సురక్షితంగా చికిత్స పూర్తిచేసుకుని డిశ్చార్జ్ అయ్యారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండి, మెరుగుదల దిశగా కొనసాగుతోంది.

గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కూడా అత్యాధునిక కిడ్నీ మార్పిడి చికిత్సలు అందించవచ్చు అనే నమ్మకానికి ఈ కేసు నిలువెత్తు ఉదాహరణ.

ఈ అరుదైన విజయానికి కారణమైన నర్సింగ్ టీమ్, అనస్థీషియా టీమ్, టెక్నీషియన్లు మరియు మొత్తం హాస్పిటల్ సిబ్బందికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే ఈ ప్రయాణంలో మాపై సంపూర□ విశ్వాసం ఉంచిన రోగి మరియు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని హాస్పిటల్ యాజమాన్యం డా రోహిత్ రెడ్డి గారు మరియు వేణు గోపాల్ రెడ్డి గారు తెలిపారు

## విద్యార్థి ఉద్యమాలపై రౌడీషీట్లు అన్యాయం



యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉద్యమాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై విశాఖపట్నంలో రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ యాడికి మండలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ తాడిపత్రి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి రౌడీషీట్లు వేయడం అన్యాయమని అన్నారు. గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థి ఉద్యమాలను అణిచివేయడానికి రౌడీషీట్లు, ఉపయోగిస్తోందని ఆరోపించారు. విశాఖలో ఐదుగురు విద్యార్థి యువజన నాయకులపై ఓపెన్ చేసిన రౌడీషీట్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, సురేష్, రమేష్, కిరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు గుండా నారాయణస్వామి



యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రజలకు పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి గుండా నారాయణస్వామి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో ఎదురైన చేదు అనుభవాలు, బాధాకర జ్ఞాపకాలను మరచిపోయి, 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలకు నాంది పలకాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో ప్రజలందరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలని కోరారు. నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, ఆనందం కలిగించాలని ఆకాంక్షించారు. అలాగే నూతన ఆంగ్ల సంవత్సరంలో కూడా ప్రజా సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, మానవ విలువలు మరింత బలపడాలని కోరుతూ ప్రజలందరికీ మరోసారి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## హెడ్ కానిస్టేబుల్ పై పిచ్చోడి దాడి



గుంతకల్లు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా గుంతకల్లులో ఓ పిచ్చోడు బుధవారం సాయంత్రం రెచ్చిపోయాడు. కర్రలు, రాళ్లతో కనిపించిన ప్రతి ఒక్కరిపై దాడి చేస్తుండగా అడ్డుకోబోయిన హెడ్ కానిస్టేబుల్ బాబా మున్వర్ పై పిచ్చోడు దాడికి తెగబడ్డాడు. ఘటనలో హెడ్ కానిస్టేబుల్ తలకు బలమైన గాయాలు అయ్యాయి. గుంతకల్లులోని టూ టౌన్ పరిధి వెంకటరెడ్డి పెట్రోల్ బంక్, రైల్వే స్టేషన్ ప్రాంతంలో సైకో వీరంగం సృష్టించాడు. అడ్డొచ్చిన వారిపై విచక్షణారహితంగా దాడి చేస్తుండగా అడ్డుకోబోయిన పాపానికి హెడ్ కానిస్టేబుల్ పై సైకో రెచ్చిపోయాడు.

## అనంతపురం తారక రమా కొట్టాల నందు పెన్షన్ ప్రతి ఒక్కరు సద్వియోగించుకోవాలి - దగ్గుపాటి



అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం టౌన్ తారక రామ కొట్టాల నందు కూటమి యం. యల్. ఏ. దగ్గుపాటి ఆధ్వర్యంలో ప్రతిఇంటా బిదా పేద సదా అను బేధం లేకుండా పెన్షన్ అర్హులైన వారి అందరికి పెన్షన్ అందజేయడం మా ప్రభుత్వం యొక్క లక్షణం. మరియు వార్డ్ తెలుగుదేశం యూనిట్ ఇంచార్జ్ కందుకూరు బోయ నాగరాజు మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## 19వ డివిజన్ లో పెన్షన్ జాతర - కమ్మూరు నాగరాజు



అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం ఈ రోజు అనంతపురం అర్బన్ పరిధిలో సామాజిక భద్రతా పెన్షన్ ల పంపిణి లో భాగంగా 19వ డివిజన్ లో టీడీపీ డివిజన్ ఇంచార్జ్, సచివాలయ అధికారులతో కలిసి పెన్షన్ లు పంపిణి చేసి, అర్బన్ యం. యల్. ఏ. శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యములో 17వ డివిజన్ లో ని మల్లేశ్వరి రోడ్ లో పెన్షన్ ల పంపిణి కార్యక్రమములో పాల్గొన్న టీడీపీ నాయకులు, కమ్మూరు నాగరాజుమరియు తెలుగుదేశం కార్యకర్తలు పాలుగోన్నారు..

## పదవి విరమణ పొందిన ఎస్సై వెంకట రమణయ్యకు ఘన సన్మానం





యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

యాడికి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఎస్సై వెంకట రమణయ్యకు బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యాడికి సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తాడపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్సై వెంకట రమణయ్య దాదాపు 42 సంవత్సరాల పాటు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై క్యాడర్ వరకు వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలు లేకుండా సేవలందించారని కొనియాడారు. క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజాసేవే లక్ష్యంగా విధి నిర్వహణలో పనిచేశారని, పోలీస్ శాఖతో పాటు సమాజానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని, యువ పోలీస్ సిబ్బందికి ఆయన ఆదర్శప్రాయమని వక్తలు అభినందనలు తెలిపారు. పదవి విరమణ అనంతరం భగవంతుని ఆశీస్సులతో ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు, పెద్దపప్పూరు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి, యాడికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ మాజీ మండల కన్వీనర్లు గొర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్ మరియు పరిమి చరణ్, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది, వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది, ఎస్సై వెంకట రమణయ్య బంధుమిత్రులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## పరిసరాల పరిశుభ్రత తోనే మలేరియా నివారణ సాధ్యం



యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి ఓబుల్ ఆదేశాల మేరకు రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేములపాడు సచివాలయం వద్ద కొట్టాలపల్లి గ్రామంలో మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమము, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ అధ్యక్షత వహించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ప్రతి శుక్రవారం గ్రామంలో తప్పనిసరిగా డ్రై డే ఫ్రైడే పాటించాలని సూచించారు.

ఈ సందరరేగా డాక్టర్ దేవరాజన్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ మరియు షుగర్ ఉన్న రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం ఎక్కువగా వస్తే వెంటనే రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు అంగన్వాడి స్కూల్‌ను సందర్శించి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అంగన్వాడి టీచర్ సురేఖను అడిగి తెలుసుకుని, పిల్లల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఎం.ఎల్.హెచ్.పి కవిత, ఆశ కార్యకర్త సువర□తో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ వివేకానంద హైస్కూల్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ







యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థుల ఫొటోలతో రూపొందించిన క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉపాధ్యాయురాలు పుష్పాంజలి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్నేహ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జూటూరు అబ్దుల్ రజాక్, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి గుండా నారాయణస్వామి, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కుమ్మెత రామిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ కుండా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఈ సందరరేగా పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అతిథులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల ఫొటోలతో ఉన్న క్యాలెండర్లు రూపొందించి, విద్యార్థులకు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయురాలు పుష్పాంజలి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డాక్టర్ స్నేహ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో చిన్నపిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు పడడం వల్ల శారీరక, మానసిక సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా కంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొంటూ, చిన్న వయసులో మొబైల్ వినియోగాన్ని తగ్గించి, బయట ఆహారాన్ని నివారించి పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు తీసుకుంటూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, జ్ఞానం ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం అతిథులు క్యాలెండర్లను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కౌలు రైతును కుదిపేసిన స్వింగ్ మోటార్ దొంగతనం రూ.50 వేల నష్టం - ప్రభుత్వ సహాయం కోరుతున్న ఓబులేసు



ఉరవకొండ, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని దేవస్థానం గ్రామానికి చెందిన కౌలు రైతు ఓబులేసు (సుమారు 40)పై వరుస దొంగతనాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్న ఓబులేసు, తన పొలంలో పంటకు నీరు అందించేందుకు సుమారు రూ.40 వేల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న స్వింగ్ మోటార్ (గనులు) గుర్తుతెలియని దుండగుల చేత దొంగతనానికి గురైంది.

పంట సాగు కోసం అత్యంత కీలకమైన ఈ పరికరాలు దొంగిలించడంతో సాగు పూర్తిగా నిలిచిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో కూడా మోటార్‌తో పాటు కొన్ని కరెంట్ పరికరాలు దొంగతనానికి గురైనప్పటికీ, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన లేకపోవడం తనను మరింత నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు.

తాజా దొంగతనంలో కోల్పోయిన స్వింగ్ మోటార్ సహా పరికరాల విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని ఓబులేసు తెలిపారు. అప్పుల మధ్య వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న కౌలు రైతులకు ఇటువంటి ఘటనలు తట్టుకోలేనివని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతుకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

కౌలు రైతుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దొంగతనాల నివారణకు పోలీసులు గస్తీ పెంచాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. వరుస దొంగతనాలతో కుంగిపోయిన ఓబులేసు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఆకాంక్ష గ్రామంలో వ్యక్తమవుతోంది

## మంత్రి పయ్యావుల ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన తెదేపా నాయకులు



కూడేరు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను కూడేరు మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ మరియు మండల తెదేపా నాయకులు జయ ప్రకాష్ గౌడ్, కొత్తపల్లి బొమ్మయ్య, బాటా వెంకటేష్, గొల్ల వెంకటేశులు, సన్నీ రప్ప గారు నారాయణస్వామి సచివాలయ అధికారులతో కలిసి ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ పింఛన్ పంపిణి చేయడం జరిగింది. దాంతో పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయ అధికారులు సర్పంచ్ లలితమ్మ, జయప్రకాశ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, సుధాకర్,చంద్ర, బొమ్మనేని శ్రీధర్, అంకె బీమా,జనసేన రాము,మాసూద్, సన్న, మన్నల రామాంజి తదితరులు పాల్గొన్నారు

## సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మండల యుత్ కన్వీనర్ కేశన్న



కూడేరు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండల వైసీపీ యూత్ కన్వీనర్ ఇప్పేరు కేశన్న మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో ప్రజలంతా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండలం చోళ సముద్రం గ్రామపంచాయతీ ప్రజలందరికీ స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో స్థానిక గ్రామ పంచాయతీ ప్రజలంతా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు

## ఉరవకొండలో బేకరీలపై దాడులు. రూ,41 వేలు జరిమానా



ఉరవకొండ, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలో బేకరీలు తూనికల కొలతల శాఖ అధికారి వై జి,శంకర్ బుధవారం తనిఖీలు నిర్వహించారు.బెంగళూరు ఎస్ ఎల్ యు బసవేశ్వర బేకారి షార్ట్ ఒక కేజీ కి గాను 400 నుంచి 450 గ్రాములు తక్కువ తూకం ఉండడంతోబేకరీల పైన తక్కువ తూకం కింద కేసు లు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అపరాధ రుసం కిందఆన్లైన్ ద్వారా రూ,41 వేలు జారిమానా విధించడం జరిగిందన్నారు. లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వై జి, శంకర్ గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు..ప్రతి కేక్ ప్యాకేజీ మీద తయదారిని చిరునామా తయారు తేదీ ఎమ్మార్పీ ధర గరిష్ట తూకం ఆన్లైన తప్పక ముద్రించ ల అన్నారు.తక్కువ తూకం ఉండినచో లీగల్ మెట్రోలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు

## గుమ్మేపల్లి లో ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ.



శింగనమల, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ డేగల లలితమ్మ రాష్ట్ర పంచాయతీరాజ్ చంబర్ కార్యనిర్వాక కార్యదర్శి డేగల కృష□మూర్తి ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఉదయం 6 గంటల నుండి వృద్ధులకు వికలాంగులకు వితంతులకు ఇంటింటికి పింఛన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డేగల శ్రీనివాసులు డేగల నారాయణస్వామి వడ్డే రామాంజనేయులు లక్ష్మయ్య ఓబులేసు ఓబుళపతి ఎర్రిస్వామి సచివాలయ సిబ్బంది నవీన్ నాగార్జున మోహన్ తదితరులు పాల్గొన్నారు

## అనంతరాజు జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

గుడిబండ, డిసెంబర్ 31 (అనంత ప్రభ)

గుడిబండ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద గురువారం జరిగే రొల్ల జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని గుడిబండ జడ్పిటిసి బూత్ రాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ రంగస్వామి కోరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం కుంచటి ఒక్కలిగా సంఘం అధ్యక్షుడు, జెడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామని ఈ వేడుకలను మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలి



అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు.. ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. 2026లో ప్రజలకు సంపూర ఆయురారోగ్యాలు కలగాలని.. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త ఏడాది ప్రేరణ ఇవ్వాలని ఆకాంక్షించారు. అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని, ఆ దిశగా అందరూ నవ వసంతానికి స్వాగతం పలకాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో శాంతి, శ్రేయస్సు, ఉ ల్లాసంతో గడపాలని కోరారు

## ముదిగుబ్బ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శుభారంభం చేసిన మంత్రి సత్య కుమార్.

ముదిగుబ్బ, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని, అలాగే మండలంలోని రామస్వామి తండా, గాండ్లవారిపల్లి, అడవిబ్రహ్మణపల్లి (ఏబీ పల్లి) తండాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను, అలాగే రాళ్లానంతపురం నుంచి కొడవండ్లపల్లి వరకు గంగిరెడ్డిపల్లి మీదుగా నిర్మించిన కాజ్‌వే వంతెనను బుధవారం వర్చువల్ విధానంలో రాష్ట్ర వైద్య %ఉ% ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ శుభారంభం చేశారు. అనారోగ్య కారణాల వల్ల మంత్రిగారు ప్రత్యక్షంగా హాజరు కాలేకపోయినప్పటికీ, వర్చువల్ విధానంలో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా భవనాలను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, డీఎంహెచ్వో, ఆర్డీవో తదితర అధికారులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు వర్చువల్‌గా మాట్లాడుతూ.... ఈ రోజు మనం ప్రారంభించుకున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్, విలేజ్ హెల్త్ క్లినిక్స్ (హెల్త్ వెల్నెస్ సెంటర్లు), గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు గ్రామ స్వరాజ్యానికి బలమైన పునాది అని తెలిపారు. గ్రామాల్లో ప్రజా ఆరోగ్య సేవలు అందరికీ చేరువ కావాలన్న ప్రధానమంత్రి ఆశయంతో హెల్త్ వెల్నెస్ సెంటర్ కార్యక్రమం ప్రారంభించబడిందని, రాష్ట్రంలో వాటిని విలేజ్ హెల్త్ క్లినిక్స్గా నామకరణం చేశామని చెప్పారు. 2017లో రాష్ట్రానికి దాదాపు



10,000 కేంద్రాలు మంజూరైనా, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కేవలం 3,000 మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. అనేక కేంద్రాలు మధ్యలోనే నిలిచిపోయాయని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజల ఆరోగ్యాన్ని ప్రధానంగా తీసుకొని, ప్రతి వ్యక్తికి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు రూపొందించే దిశగా ముందుకెళ్తోందని అన్నారు.

ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు, పీఎం అభిమ్ పథకం కింద రూ.1200 కోట్లు మంజూరు కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన సుమారు 4,500 విలేజ్ హెల్త్ క్లినిక్స్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. దీని ద్వారా గ్రామాల్లోని పేదలకు, ముఖ్యంగా వృద్ధులకు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సచివాలయాలు గ్రామ పరిపాలనకు కేంద్ర బిందువులుగా మారాయని, ప్రభుత్వ సేవలు ప్రజల ఇంటి వద్దకే చేరేలా ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే రైతు సేవా కేంద్రాలు రైతులకు విత్తనాలు, ఎరువులు, పంటలపై సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం ఒకే చోట అందించేలా ఏర్పాటు చేయబడినవని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. అంతే కాకుండా ఈ అభివ ృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రివర్యులు పేర్కొన్నారు.

అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా పూజారి తాండా, రామస్వామి తాండాల్లో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను కూడా పంపిణీ చేశారు. సామాజిక భద్రత పింఛన్లు పేదల జీవన భద్రతకు ఆధారమని, ప్రభుత్వం వారి పక్కనే ఉందని ఈ సందర్భగా నాయకులు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, ఆర్డీవో మహేష్, ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, ఎంపీడీవో శకుంతల, ఎమ్మార్వో నారాయణస్వామి, డిఐఓ సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో చెన్నారెడ్డి, ఇన్చార్జి డిపిఎమ్ఓ నాగేంద్ర నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ముదిగుబ్బ టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవి, నాగభూషణ, మినీ బాయ్, కుల్లాయప్ప నాయక్, సూర్యనారాయణ, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు







## కరివేపాకుని ఇలా తింటే షుగర్ ఉన్నవారికి మంచిదట..



కరివేపాకు ఆరోగ్యానికి నిజంగా చాలా మంచిది. అంతేకాకుండా, దీనిని వాడడం వల్ల జుట్టు సమస్యలు కూడా దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు. దీనిని అనేక రకాలుగా తీసుకుంటాం. కరివేపాకు పచ్చడి, వంటల్లో వాడడం, కరివేపాకు రైస్ ఇలా ఎన్నో రకాలుగా వాడతాం. దీంతో ఆరోగ్యంతో పాటు జుట్టుకి హెల్ప్ చేస్తుంది. అయితే, జుట్టు రాలడాన్ని దూరం చేసేందుకు కరివేపాకుని ఎలా వాడాలో ఇప్పుడు చూద్దాం.

జుట్టు ఆరోగ్యానికి..

కరివేపాకు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా నెరసిపోవడాన్ని కూడా దూరం చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. ఇక మైగ్రేన్ వంటి తలనొప్పులని కూడా దూరం చేస్తుంది. దీంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను దూరం చేసి బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. హార్మన్ల సమస్యల్ని దూరం చేస్తుంది.

జుట్టుకి కరివేపాకు..

కరివేపాకు హెయిర్ మాస్క్, హెయిర్ ఆయిల్‌ని వాడడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం, తెల్లబడడం వంటి సమస్యలన్నీ దూరమవుతాయి. దీంతో పాటు జుట్టు పెరిగేలా చేస్తుంది.

చుండ్రు దూరం..

కరివేపాకుని మిక్సీ పట్టి మజ్జిగలో కలిపి పేస్టలా చేయండి. దీనని తలకు పట్టించాలి. ఆరిపోయాక నీటితో కడగాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలా చేస్తే సమస్య దూరం..

నోటి దుర్వాసన..

చాలా మందికి అనేక కారణాలతో నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి సమస్యకి కరివేపాకుతో చెక్ పెట్టొచ్చు. దీని కోసం 5 తాజా కరివేపాకులని తీసుకుని 5 నిమిషాల పాటు నమలాలి. తర్వాత మీ నోటిని నీటితో క్లీన్ చేసుకోండి. దీంతో నోటి దుర్వాసన దూరం.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..

షుగర్ పేషెంట్స్‌కి కరివేపాకు బాగా హెల్ప్ చేస్తుంది. దీనిని చట్నీలా చేసుకుని తినడం, వారి డైట్‌లో యాడ్ చేసుకోవాలి. కరివేపాకులోని ఫ్లేవనాయిడ్స్ బాడీలోని కార్బోహైడ్రేట్స్ నుండి గ్లూకోజ్‌కి జీవక్రియను నిరోధిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నిల్వల్ని నియంత్రించడంలో సాయపడతాయి.

## మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాలు ఇవే..!



జీర్ణ సమస్యలు సాధారణంగా.. అనారోగ్యకరమైన ఆహారం, నిశ్చల జీవనశైలి కారణంగా ఎదురవుతూ ఉంటాయి. మనం తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు.. శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టేయడంలో జీర్ణవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోతే.. మలబద్ధకం, యాసిడ్ రిఫ్లక్స్, ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం, త్రేనుపు, గుండెల్లో మంట, ఇరిటేటబుల్ బౌల్ సింట్రోమ్ వంటి సమస్యలు ఎదురవుతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, పనితీరును మెరుగుపరచడంలో కొన్ని ఆహార పదార్థాలు సహాయపడతాయి. మీ జీర్ణ వ్యవస్థను రక్షంచే ఆహారాలు ఏమిటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

పెరుగు..
మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందించే మరో అద్భుతమైన ఆహారం పెరుగు. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ మైక్రోబయోమ్ సమతుల్యతను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మనం తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమై, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసే మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేయడంలో పెరుగు సమర్థంగా పనిచేస్తుంది. దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. జీర్ణక్రియ సాఫీగా జరిగి, తేన్పులతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

అల్లం..
వికారం, ఉబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి అల్లాన్ని ఎన్నో శతాబ్దాలుగా వాడుతున్నారు. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుయి. జీర్ణక్రియను ప్రోత్సహించడలో సహాయపడతాయి. అల్లం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తుంది. రోజుకు రెండు లేదా మూడు సార్లు చిన్న అల్లం ముక్కను తీసుకోవడం వల్ల తేన్పుల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

ఓట్స్..
ఓట్స్‌లో కరిగే ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగు కదలికలను నియంత్రించడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కరిగే ఫైబర్ ఫైబర్ పేగులో జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, ఇది జీర్ణవ్యవస్థ ద్వారా ఆహార మార్గాన్ని నెమ్మదిస్తుంది. దీంతో.. శరీరం పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించుకోగలదు.

బొప్పాయి..
బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. పాపైన్ ప్రొటీయోలైటిక్ ఎంజైమ్, అంటే ఇది జీర్ణవ్యవస్థలో ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. బొప్పాయిలో ఫైబర్ ఉంటుంది, ఇది ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

పుదీనా..
పుదీనా.. ఉబ్బరం, అజీర్ణం, వికారం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి ఔషధంలా పనిచేస్తుంది. పుదీనాలో.. జీర్ణాశయ కండరాలను సడలించడానికి సహాయపడే సమ్మేళనాలు ఉంటాయి. ఇది ఉ బ్బరాన్ని నివారించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. పుదీనా జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుంది, ఇరిటేటబుల్ బౌల్ సింట్రోమ్ సమస్యను పరిష్కరిస్తుంది.

## తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరిగిపోతోందా? అయితే జాగ్రత్త ఈజీ..రుచేసుకోవచ్చు

తీపి పదార్థాలను తినాలన్న కోరిక అందరికీ ఉంటుంది. కాస్త తీపి తిన్నాక ఆ కోరిక తగ్గిపోతుంది. కానీ కొందరికి రోజురోజుకి తీపిగా ఉండే పదార్థాలను తినాలన్న కోరిక ఎక్కువైపోతూ ఉంటుంది. అలా తీపి ఆహారాల కోరిక పెరుగుతుందంటే అంటే భవిష్యత్తులో కొన్ని రకాల మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పే ఒక హెచ్చరికగా భావించాలి. అల్జీమర్స్ వ్యాధి... జ్ఞాపకశక్తి, ఆలోచన , సామాజిక సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. తీపి ఆహారం తినాలన్న కోరిక అధికంగా ఉ న్నవారికి సమీప భవిష్యత్తులో ఈ అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు అధ్యయనకర్తలు. దీన్నే డిమెన్షియా అని కూడా అంటారు. డిమెన్షియా అంటే చిత్త వైకల్యం అని కూడా చెప్పుకోవచ్చు. ఇది మెదడులోని వ్యక్తిత్వం, ప్రవర్తన, మాట తీరు గురించి పని చేసే భాగాలపై ప్రభావం చూపిస్తుంది. ఇది మెదడులో ఫ్రంట్ టెంపోరల్ లోబ్స్‌లో ఉన్న న్యూరాన్లకు నష్టం కలిగేలా చేస్తుంది. నిజానికి ఈ సమస్య 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులకు వస్తుంది. ఇలాంటివారు తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరుగుతుంటే, తినకుండా తమను తాము నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

ఏమిటీ లింక్?
అమెరికా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం ఆహారంపై ఉన్న ఆసక్తికి, డిమెన్షియా వచ్చే అవకాశానికి మధ్య బంధం ఉంది. ప్రవర్తనలో మార్పులు, తీపి పదార్థాలను అధికంగా కోరుకోవడం వంటి వన్నీ కూడా డిమెన్షియా రాకకు సంకేతాలుగా చెబుతున్నారు. అతిగా తినడం, అతిగా మద్యం సేవించడం, తినేటప్పుడు మర్యాదలు పాటించకపోవడం వంటివి కూడా భవిష్యత్తులో డిమెన్షియా వచ్చే రాకను సూచిస్తున్నట్టే. ఇవే కాదు ఇంకా అనేక లక్షణాలు ఉన్నాయి. తదేకంగా చూడడం, వ్యక్తులతో అధికంగా మాట్లాడడం, చేసే పనిపై దృష్టి పెట్టలేకపోవడం, చేసిన పనే పదేపదే చేయడం వంటివి కూడా భవిష్యత్తులో ఈ వ్యాధి రాకకు సూచనలే.


చికిత్సజి
ఈ వ్యాధికి చికిత్స లేదు. అయితే లక్షణాలను మాత్రం మందుల ద్వారా తగ్గించవచ్చు. వైద్యులు ఈ



వ్యాధి బారిన పడిన వారికి యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తుంటారు. ఇది అతిగా తినడం, విచిత్ర ప్రవర్తనలను తగ్గించడానికి సహాయపడతాయి. అలాగే ఫిజియోథెరపీని కూడా సూచిస్తారు. స్పీచ్ థెరపీ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారు. ఏది ఏమైనా అతి స్వీట్లు తినడం మాత్రం ఆరోగ్యానికి అనర్థదాయకం

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com